
విజయం
అక్షర సమరానికి నాంది..
పేజీలు : 08
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
మంగళవారం /జూన్ 27 / 2023
https://vijayamdaily.com




# కాంగ్రెస్ గూటికి

- రాహుల్‌తో పొంగులేటి, జూపల్లి భేటీ
- అరగంటకు పైగా రాష్ట్ర వ్యవహారాలపై చర్చ
- రాహుల్ గాంధీ సమక్షంలో ఖమ్మంలో చేరిక
- అదే బాటలో జూపల్లి, దామోదర్ రెడ్డి
  35మంది అగ్రనాయకులు
- జూలై 2న ఖమ్మంలో భారీ బహిరంగసభ
- 3లక్షల మందితో నిర్వహిస్తామని చెప్పిన పొంగులేటి
- హాజరైన వేణుగోపాల్, రేవంత్ రెడ్డి, ఠాక్రే, ఉత్తమ్
- 'కేసీఆర్ హఠావో.. తెలంగాణ బచావో' నినాదం ఇచ్చిన రాహుల్

# శీనన్న

ఆరేళ్ల ఎదురీత..ఆరునెలల ఎదురుచూపులు.. అనుక్షణం ఉత్కంఠ.. ఆయన రూట్ కోసం ఆరాటం.. ఆయనదే దారో తెలుసుకునే ప్రయత్నం.. ఏ గూటిలోకి వెళ్తారో అనే టెన్షన్.. వెరసీ అందరు ఊహించిన, సమాజం కోరుకున్న గూటికి చేరిపోయారు మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. అధికార పార్టీని దిక్కరించి బయటకు వచ్చి పోరాటాన్ని సాగించిన పొంగు లేటి శ్రీనివాస్ రెడ్డి అధికారంలోకి వచ్చే పార్టీతోనే కలుస్తానని, అధికారమదంతో అందర్ని తొక్కుకుంటూ పోతున్న తండ్రి కొడుకులను తరిమే సేందుకు నాలుగు అడుగులు వెనక్కి తగ్గినా రాజకీయ పార్టీతో కలిసి పనిచేస్తానని ప్రకటించిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యామ్నయ రాజకీయ పార్టీ వైపు మొగ్గు చూపారు. ఆ పార్టీ అగ్రనాయకుడు రాహుల్ గాంధీతో ఢిల్లీలో భేటి అయ్యారు. మూడు రంగుల కండు వ కప్పుకునేందుకు, తల్లి సోనియమ్మ రుణం తీర్చుకునేందుకు సిద్దమైయ్యారు.. జులై 2 సుముహూర్తం నా కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. దీంతో తెలంగాణ రాష్ట్రంలో ఒక్కసారిగా ఉలిక్కిపాటు మొదలైంది.. అధికార పార్టీకి చెమటలు పట్టించే ప్రయత్నం జరిగింది.


➤ వివరాలు 02లో..


# కేసీఆర్‌ను గద్దే దించుడే ఏకైక లక్ష్యం..!

## ఆ సత్తా కాంగ్రెస్‌కు మాత్రమే ఉంది

- అందుకే జులై 2న కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నాం
- 3లక్షల మందితో ఖమ్మంలో బహిరంగ సభ పెడుతున్నాం
- ఆ సభతో కాంగ్రెస్ గ్రాఫ్ మరింత పెరుగుతుంది
- నాకు పదవులు ముఖ్యంగా కాదు
- కాంగ్రెస్ కు అధికారం కోసం నాలుగు అడుగులు వెనక్కి వేస్తా
- అందరితో కలిసి పనిచేస్తా.. కేసీఆర్ సర్కార్‌ను కుప్పకూల్చేస్తాం
- అధికారాన్ని తీసుకొచ్చే బాధ్యతను తన బుజాలపై వేసుకుంటా
- విలేకర్ల సమావేశంలో స్పష్టం చేసిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- కర్నాటక ఫలితాల తరువాత కాంగ్రెస్ గ్రాఫ్ పెరిగింది : జూపల్లి



(న్యూఢిల్లీ/ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)
తెలంగాణలో సీఎం కేసీఆర్‌ను, బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గ్దదె దించుండే ఏకైక లక్ష్యమని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. అందుకే మేమంతా కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.


➤ వివరాలు 02లో..





➤ వివరాలు 05లో..


# మహారాష్ట్రలో సీఎం కేసీఆర్‌తో నామా పయనం

## సీఎంతో కలసి రోడ్డు మార్గంలో పయనం
## వీర తిలకం దిద్ది, మహిళల ఘన స్వాగతం

ఖమ్మం ప్రతినిధి, జూన్26(విజయం న్యూస్): సీఎం కేసీఆర్ నాయకత్వంలో సోమవారం మహారాష్ట్రకు భారీ కాన్వాయ్ రోడ్డు మార్గాన బయలు దేరింది.

# కాంగ్రెస్ గూటిలో శీనన్న

న్యూఢల్లీ,ఖమ్మం ప్రతినిధి, జూన్26(విజయం న్యూస్):

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావులు భేటీ అయ్యారు. బీఆర్ఎస్ పార్టీని ధిక్కరించి జనవరి 1న ఆ పార్టీ నుంచి బయటకు వచ్చిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అంతకంటే ముందు అసమత్తితో ఉన్న మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు గత రెండు నెలలుగా ఏ పార్టీలో చేరాలనే అంశంపై సర్వత్ర చర్చించి, చివరికి కాంగ్రెస్ వైపు అడుగులేశారు. దీంతో రెండు రోజుల క్రితం ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీతో జూమ్ మీటింగ్ లో పాల్గొన్న ఆ ఇద్దరు నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్దమైయ్యారు. దీంతో రాహుల్ గాంధీ ఆలోచన మేరకు ఈనెల 25న ఢిల్లీ వెళ్లిన పొంగులేటి, జూపల్లి వారి అనుచరులతో రాహుల్ గాంధీని కలిశారు. అప్పటికే ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ.వేణుగోపాల్, పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, మాజీ పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జ్ మాణిక్యరావు ఠాక్రే ఈ కార్యక్రమానికి హాజరైయ్యారు. ఢిల్లీలో అరగంటకుపైగా రాహుల్‌తో చర్చించారు. పార్టీలో చేరక, ఇతర అంశాలపై వారు చర్చించారు. జుల్కై 2న ఖమ్మం రావాలని రాహుల్‌ని పొంగులేటి ఆహ్వానించారు. దీంతో ఆ రోజు ఖమ్మంలో



జరిగే సభలో రాహుల్ సమక్షంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు తో పాటు మరో 30మంది అగ్రనాయకులు, వందల సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోనున్నారు.

### కేసీఆర్ హఠావో.. తెలంగాణ బచావో అన్న రాహుల్

పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావుతో భేటి సందర్భంగా రాహుల్ గాంధీ ఆసక్తికర కామెంట్స్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం వందలాధి మంది నిరుద్యోగులు, తెలంగాణ వాధులు ఆత్మబలిదానాలు చేసుకుంటుంటే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోలేదన్నారు. విద్యార్థుల బలిదానాలకు అమ్మ సోనియమ్మ, నేను చాలా బాధపడ్డామని,తెలంగాణలో ప్రత్యేక రాష్ట్రం కోసం ఒక్క చావు కేక కూడా వినిపించోద్దనే ఆలోచనతో కష్టమైన, నష్టమైన తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. అలాంటి రాష్ట్రాన్ని కుక్కలు చింపిన ఇస్తారులా సీఎం కేసీఆర్ పాలిస్తున్నారని, ఆ పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అందుకే 'కేసీఆర్ హఠావో..తెలంగాణ బచావో' నినాదంతో ముందుకు సాగాలని, అందరు కలిసి ఐక్యంగా ఉంటూ తెలంగాణ రాష్ట్రంలో అధికారం వచ్చేంత వరకు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజాబలం కల్గిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి రావడం ఆనందంగా ఉందని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. తెలంగాణ నేతలతో రాహుల్ భేటీ సందర్భంగా ఫొటో సెషన్ ఏర్పాటు చేశారు. నేతలంతా గ్రూప్ ఫొటో దిగిన అనంతరం రాహుల్‌తో కలిసి పొంగులేటి మరోసారి ఏఐసీసీ కార్యాలయంలోకి వెళ్లారు. అనంతరం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేతో భేటి అయ్యారు. చాలా సేపు మాట్లాడారు. రాజకీయ పరిణామాలపై చర్చించారు. భవిష్యత్ రాజకీయం, రాష్ట్రంలో ఎలా పనిచేయాలనే విషయంపై ఖర్గే నేతలకు సూచించారు. పార్టీలోకి వస్తున్నందుకు ధన్యవాదాలు చెబుతూనే పొంగులేటికి, జూపల్లికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి పొంగులేటి, జూపల్లి అనుచరులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

### పొంగులేటితో హాజరైన 35 మంది నాయకులు

రాహుల్ గాంధీతో భేటి కోసం తెలంగాణ రాష్ట్రం నుంచి మొత్తం 35 మంది అగ్రనేతలు హాజరైయ్యారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో పాటు మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, భద్రాద్రికొత్తగూడెం జడ్పీచైర్మన్ కోరం కనకయ్య, మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఎమ్మెల్సీ కూసుకుళ్ల దామోదర్ రెడ్డి కుమారుడు రాజేష్ రెడ్డి, గురునాథ్ రెడ్డి, తాడిపత్రి చరణ్ రెడ్డి, తుడి మేఘరెడ్డి, కురఅన్నకిష్టప్ప, ముడ్డప్ప దేస్ ముఖ్, జూపల్లి అరుణ, సూర్యప్రతాఫ్ గౌడ్, కొత్త కల్యాణ్ కుమార్, దండు నర్సింహ, ఎస్. కిచ్చరెడ్డి, గోపశెట్టి శ్రీధర్, సూర్య, ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి డీసీసీబీ మాజీ అధ్యక్షుడు మువ్వావిజయ్ బాబు, మహిళా కార్పోరేషన్ మాజీ చైర్మన్ మద్దినేని బేబి స్వర్ణకుమారి, భద్రాచలం బీఆర్ఎస్ ఇంచార్జ్ తెల్లం వెంకట్రావ్, ఉద్యమకారుడు, ఎస్సీకార్పోరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి, అశ్వరరావుపేట బీఆర్ఎస్ ఇంచార్జ్ జారే అధినారాయణ, బానోతు విజయబాయి, కార్పోరేషన్ చైర్మన్ బొర్ర రాజశేఖర్, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, బీరోలు సోసైటీ చైర్మన్ రామసహాయం నరేష్ రెడ్డి, మధిర నాయకులు కోట రాంబాబు, ఉక్కంటి గోపాల్ రావు,




డాక్టర్ రాజా రమేష్, జూపల్లి రమేష్, ఐలూరి వెంకటేశ్వరరెడ్డి, హనుమందల ఝూశ్ని రెడ్డి, రఘనాథయాదవ్, రాఘవేంద్రరెడ్డి, కొత్త మహేందర్ రెడ్డి, వైరా మున్సిపల్ చైర్మన్ జైపాల్ రాహుల్ గాంధీని కలిసివారిలో ఉన్నారు.

# కేసీఆర్‌ను గద్దే దించుడే ఏకైక లక్ష్యం

**మొదటి పేజీ తరువాయి..**

ఢిల్లీలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేతో సమావేశం అనంతరం పొంగులేటి మీడియాతో మాట్లాడారు. పదవులు ఇవ్వలేదని బీఆర్ఎస్ నుంచి బయటకు రాలేదని.. పదవులు నాకు కొత్తేం కాదున్నారు. వైఎస్ఆర్ సీపీ నాకు బిక్ష పెట్టిన పార్టీ అని, ఆ పార్టీ నుంచి నేను ఎంపీగా, ముగ్గురు ఎమ్మెల్యేలు గెలిచామనే



విషయాన్ని బీఆర్ఎస్ నేతలు గుర్తు చేసుకోవాలన్నారు. బీఆర్ఎస్‌ను గద్దె దించడమే ఏకైక లక్ష్యంగా బయటకు వచ్చి కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు వెల్లడించారు. అయినా తనకు పదవులు ముఖ్యం కాదని.. పదవుల కంటే తనకు ఆత్మాభిమానమే ముఖ్యమని చెప్పుకొచ్చారు. ఓ దశలో ప్రాంతీయ పార్టీ పెట్టాలని ఆలోచించానని.. పార్టీ పెట్టడంపై అభిప్రాయ సేకరణ కూడా చేసినట్లు వివరించారు. కొత్త పార్టీతో ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలదని భావించి కాంగ్రెస్‌లో చేరాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడించారు. ఇక రాష్ట్రంలోని పరిస్థితులపై కూడా సర్వే చేయించానన్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు అంతా ఒకవైపే కేంద్రీకృతమైందని తెలిపారు. ఇక కర్ణాటక ఫలితాల తర్వాత తెలంగాణలో కాంగ్రెస్ గ్రాఫ్ పెరిగిందన్నారు. బీజేపీ పరిస్థితి కేంద్రంలో, రాష్ట్రంలో రోజురోజుకు దిగజారిందని పేర్కొన్నారు. ఎన్నికలు వచ్చాయంటే కేసీఆర్ కొత్త స్కీములు పెడతారని, మాటల గారడి, మాయ మాటలు చెప్పడంలో కేసీఆర్ సిద్ధహస్తులు అని చెప్పుకొచ్చారు. మూడోసారి మాయమాటలతో ముఖ్యమంత్రి కావాలని కేసీఆర్ అనుకుంటున్నారని చెప్పారు. కానీ ఆయన వల్ల కానే కాదన్నారు. తెలంగాణ బిడ్డలు కోరుకున్నది మాత్రం ఇంకా నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు, యువత ఏం కోరుకుంటున్నారనేది పరిశీలించాం.. తెలంగాణ బిడ్డలు ఆత్మగౌరవం కోల్పోయారని పొంగులేటి వెల్లడించారు. తెలంగాణ బిడ్డలకు ఆత్మగౌరవం ఇచ్చేది ఒక కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని అర్థమైందన్నారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్ర అందర్నీ మేలుకోల్పిందన్నారు. ఆ పాదయాత్రతో రాహుల్ గాంధీ మరింతగా గ్రాఫ్ పెరిగిందని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి కావడం ఖాయమన్నారు. భవిష్యత్తు కార్యాచరణపై ఎందరో మేధావులతో చర్చించామని, ప్రాంతీయ పార్టీ పెట్టడం కంటే ఏదో పార్టీలో చేరాలని మేధావులు సూచించారన్నారు. కర్నాటక విజయంతో కాంగ్రెస్ మరింత పుంజుకుందని, తెలంగాణలో బిజెపి పరిస్థితి రోజురోజుకు దిగజారుతోందని, సిఎం కెసిఆర్‌ను గద్దె దించాలంటే గట్టి పార్టీతో ప్రయాణించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. సిఎం కెసిఆర్ స్కీముల పేరుతో మాయ చేస్తున్నారని, గారడీలు చేయడంలో కెసిఆర్ సిద్ధహస్తుడు అని పేర్కొన్నారు. అన్ని పరిణామాలు బేరీజు వేసుకున్న తరువాత రాహుల్‌ను కలవాలని నిర్ణయం తీసుకున్నామని పొంగులేటి చెప్పారు. తెలంగాణ ఇచ్చినందుకు ప్రజలు కాంగ్రెస్‌కు రుణపడి ఉన్నారని, ఎపిలో పార్టీకి నష్టం జరుగుతుందని తెలిసినా కూడా తెలంగాణ ఇచ్చారని, మాయమాటలు చెప్పి ఉంటే 2014లోనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేదన్నారు. మాయమాటలతో కెసిఆర్ రెండోసారి కూడా అధికారంలోకి వచ్చారని, ఆరు నెలల విశ్లేషణ తరువాత కాంగ్రెస్‌లో చేరాలని నిర్ణయం తీసుకున్నామని, కొంతకాలంగా తాను, జూపల్లి కృష్ణ రావు అనేక చోట్ల ఆత్మీయ భేటీలు నిర్వహించామన్నారు. కొంతకాలంగా తాను తెలంగాణలోని పరిస్థితులపై సర్వేలు చేయించామన్నారు. ఎన్నిసార్లు సర్వే చేయించిన రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని సర్వేలు వస్తున్నాయని తెలిపారు. కచ్చితంగా తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి తీసుకొచ్చేందుకు రాష్ట్ర నాయకులతో కలిసిపనిచేస్తానని అన్నారు. మాకు వర్గాలు ఉండవని, అందరు సమానంగానే చూస్తమన్నారు.

### జులై2న పార్టీలో చేరతాం: పొంగులేటి

జూలై 2 ఖమ్మంలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నామని పొంగులేటి తెలిపారు. సుమారు 3లక్షల మందితో బహిరంగ సభను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సభకు గ్రామీణ స్థాయి నుంచి జన సమీకరణ జరుగుతుందన్నారు. ఖమ్మం బహిరంగ సభతో కాంగ్రెస్ పార్టీ గ్రాఫ్ మరింత పెరుగుతుందని, ఖమ్మం నుంచే సీఎం కేసీఆర్ పతనం ప్రారంభించేందుకు జులై 2న ముహుర్తాన్ని ఖరారు చేశామన్నారు. అలాగే అక్కడ జరిగే బహిరంగ సభలో రాహుల్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు పొంగులేటి స్పష్టం చేశారు. ఈ సభకు రాహుల్ గాంధీతో పాటు కాంగ్రెస్ అగ్రనేతలను ఆహ్వానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్యరావుఠాక్రే, ఏఐసీసీ జనరల్ సెక్రటరీ రోహిత్ చౌదరి, పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మధుయాష్కిగౌడ్, జడ్పీచైర్మన్ కోరం కనకయ్య, మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, నుంచి డీసీసీబీ మాజీ అధ్యక్షుడు మువ్వావిజయ్ బాబు, మహిళా కార్పోరేషన్ మాజీ చైర్మన్ మద్దినేని బేబి స్వర్ణకుమారి, భద్రాచలం బీఆర్ఎస్ ఇంచార్జ్ తెల్లం వెంకట్రావ్, ఉద్యమకారుడు, ఎస్సీకార్పోరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి, అశ్వరరావుపేట బీఆర్ఎస్ ఇంచార్జ్ జారే అధినారాయణ, బానోతు విజయబాయి, కార్పోరేషన్ చైర్మన్ బొర్ర రాజశేఖర్, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, బీరోలు సోసైటీ చైర్మన్ రామసహాయం నరేష్ రెడ్డి, మధిర నాయకులు కోట రాంబాబు, ఉక్కంటి గోపాల్ రావు, డాక్టర్ రాజా రమేష్, జూపల్లి రమేష్, ఐలూరి వెంకటేశ్వరరెడ్డి, హనుమందల ఝూశ్ని రెడ్డి, రఘనాథయాదవ్, రాఘవేంద్రరెడ్డి, కొత్త మహేందర్ రెడ్డి, వైరా మున్సిపల్ చైర్మన్ జైపాల్ తదితరులు హాజరైయ్యారు.



## జాఫర్‌కు నివాళులర్పించిన సీపీఎం నాయకులు

**తల్లాడ జూన్ 26 (విజయం న్యూస్)**

సీనియర్ పాత్రికేయులు ఎండీ బహుదూర్ తండ్రి తల్లాడ మండలంలోని మల్లవరం గ్రామానికి చెందిన ఎండీ జాఫర్ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న సిపిఎం నాయకులు తాతా భాస్కర్ రావు ఆయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళు లర్పించిన వారిలో పొట్టేటి జనార్ధన్ రెడ్డి, పార్టీ మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు, గోపాలపేట గ్రామ సర్పంచ్ నల్లమోతు మోహన్ రావు, నాయకులు గుంటుపల్లి వెంకటయ్య, శీలం శ్రీనివాసరెడ్డి, అమర్లపూడి భవాని తదితరులు ఉన్నారు.



## మూల పోచారం ఆశ్రమ పాఠశాలలను సందర్శించిన అధికారులు

**ఏన్కూరు. జూన్ 26 (విజయం న్యూస్)**

ఏన్కూరు మండలంలోని మూలపోచారం, ఎర్రబోడు తండా ఆశ్రమ పాఠశాలలను సోమవారం ఏటిడిఓ తిరుమలరావు, ఐటిడిఏఏఈ విజయ్‌లు సందర్శించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులతో విడివిడిగా మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. మరుగుదొడ్లు, స్నానాల గదులు, తరగతి గదులను, వంట గదులను, కురుస్తున్న భవనాలను, పరిసరాలను పరిశీలించి, ప్రతిపాదనలు తయారు చేసి ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రమణ, నరసింహారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఆషాడం బోనం ఎత్తిన శివశక్తి సారిక

**(ఇల్లెందు-విజయం)**

అస్సాం రాష్ట్రంలోని శ్రీ కామాక్య అమ్మ వారి ఆలయం పరిధిలో ఘనంగా జరిగిన ఆషాడం బోనాల వేడుకలలో ఇల్లేందు ఓసి నిర్వాసితుల కాలనికి శివశక్తి దండు సారయ్య (సారిక) పాల్గొని బోనం ఎత్తుకున్నారు. బోనాల ఊరేగింపులో సారీక చేసిన నృత్యాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఆలయం పరిధిలో అమ్మవారికి గత కొన్ని రోజులకు జరుగుతున్న ప్రధాన పూజా కార్యక్రమాలలో సారిక పాల్గొంటున్నారు

# నిర్దిష్ట సమయంలోనే నిర్ధేశిత లక్ష్యాలను పూర్తి చేయాలి



### వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ సీఎస్ శాంతికుమారి

**ఖమ్మం, జూన్ 26(విజయం న్యూస్):**

ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యాలను నిర్దిష్ట సమయంలోగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి 58, 59 ప్రభుత్వ జి.ఓ. ల అమలుకు క్రమబద్ధీకరణ, పట్టాల పంపిణీ పురోగతిని జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ, జీఓ 58 క్రింద పట్టాల పంపిణీ కార్యక్రమం వెంటనే పూర్తి చేయాలన్నారు. జీఓ 59 కింద డిమాండ్ రుసుము వసూలుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, నాలుగు వారాల్లో ఆమోదించిన దరఖాస్తుల డిమాండ్ మొత్తం వసూలు చేయాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, జిల్లాలో జీవో 59 క్రింద 2559 దరఖాస్తుల ఆమోదం చేసి, రూ. 67 కోట్ల డిమాండ్ ఇవ్వనైనదని తెలిపారు. దరఖాస్తుదారులను నేరుగా కలుసుకొని డిమాండ్ చెల్లింపుకు అవగాహన కల్పిస్తున్నట్లు ఆయన అన్నారు. నెల లోపల డిమాండ్ మొత్తం వసూలుకు కార్యాచరణ చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ వీడియో సమావేశంలో కల్లూరు ఆర్డీవో సిహెచ్. సూర్యనారాయణ, తహశీల్దార్లు శ్రీనివాసరావు, శైలజ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

- డ్రగ్స్ మాదకద్రవ్యాల వైపు ఆలోచన రానివ్వోద్దు
- తల్లిదండ్రులు యువత నడవడికను గుర్తించాలి
- జిల్లా సంక్షేమ అధికారిణి జి.జ్యోతి



**ఖమ్మం, జూన్ 26(విజయంన్యూస్):**

యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, డ్రగ్స్ మాదకద్రవ్యాల వైపు ఆలోచన వస్తే మన తల్లిదండ్రులను గుర్తు చేసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ డ్రగ్స్ పట్ల ఆకర్షితులు కావద్దని జిల్లా సంక్షేమ అధికారిణి జి. జ్యోతి అన్నారు. సోమవారం జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారిణి, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి నాగేందర్ రెడ్డి, జిల్లా డ్రగ్స్ అధికారి ప్రసాద్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, జిల్లా క్రీడల అధికారి పరంధామ రెడ్డి, గ్యాస్ట్రో వైద్యులు జంగాల సునీల్ కుమార్ లతో కలిసి సర్దార్ పటేల్ స్టేడియం నుండి లకారం ట్యాంక్ బండ్ వరకు నిర్వహించిన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం స్థానిక లకారం ట్యాంక్ బండ్ వద్ద ఏర్పాటు చేసిన మిషన్ పరివర్తన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ, సమాజంలో యువత మంచి, చెడు తెలుసుకుని క్రమశిక్షణతో మెలగాలని, అప్పుడే నిర్దేశించుకున్న లక్ష్యాన్ని సాధించి గొప్ప స్థానానికి చేరుకునే అవకాశం లభిస్తుందని అన్నారు. నేటి యువత రేపటి భావి భారత పౌరులని, వీరిలో కొంతమంది డ్రగ్స్ కు ఆకర్షితులైతే దేశ భవిష్యత్తు నాశనం అవుతుందని, దీనిని గుర్తించి డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాలపై అవగాహన పెంచుకొని దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం మాదకద్రవ్యాల నివారణ, డ్రగ్స్ నివారణ కోసం రూపొందించిన పోస్టర్లను, బ్రోచర్లను వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ సిసి జిల్లా కన్వీనర్ శ్రీనివాసరావు, అధికారులు, యువత పాల్గొన్నారు.



## పుస్తకాలు, పెన్నులు వితరణ

**ములుగు/వాజేడు/జూన్ 26(విజయం న్యూస్):**

వెల్ విజన్ సేవా సంస్థ ఆధ్వర్యంలో మొట్లగూడెం గ్రామంలోని పాఠశాలలో నిరుపేద గిరిజన విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు, పలకలు, నీళ్ల బాటిళ్ళను సోమవారం పంపిణీ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు కుమ్మరి రాంబాబు మాట్లాడుతూ.. విద్య యొక్క ప్రాముఖ్యతను విద్యార్థినీ, విద్యార్థులకు బోధించారు. చత్రపతి సాహు మహారాజ్ 149వ జయంతి సందర్భంగా సంస్థ అధినేత కందుల శ్రీనివాసరావు ఆదేశాల మేరకు విద్యా సామాగ్రిని పంపిణీ చేసినట్లు తెలిపారు. నిరుపేద విద్యార్థులకు సంస్థ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కో ఆర్డినేటర్ జనగం కేశవరావు, ప్రేమ కుమారి, పాఠశాల ప్రధానోపాధ్యాయు రామ్ భూపతి, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఏన్కూరులో రిటైర్డ్ ఉద్యోగుల ధర్నా

**ఏన్కూరు జూన్ 26(విజయం న్యూస్)**

తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం మండల రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఏన్కూరులో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ప్రధాన సెంటర్ నుండి ర్యాలీగా బయలుదేరిన ఉద్యోగులు తహ సిల్దార్ కార్యాలయానికి చేరుకొని అక్కడ ధర్నా నిర్వహించారు. పెండింగ్ బిల్లులు చెల్లించాలని, పిఆర్సి అమలు చేయాలని, ఐ ఆర్ ఇవ్వాలని, తదిత డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ ముజాహిద్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు ఆవుల నరసయ్య, భూక్య చందులాల్, వీరయ్య, హరిలాల్ నాయక్, బాలస్వామి, బాబురావు తదితరులు పాల్గొన్నారు




## మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి

### తల్లాడ ఎస్సై పి. సురేష్

**తల్లాడ జూన్26 (విజయం న్యూస్)**

మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని తల్లాడ ఎస్సై పి. సురేష్ సూచించారు. ఇంటర్నేషనల్ డ్రగ్ డే సందర్భంగా తల్లాడ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో స్థానిక బాలభారతి కళాశాల విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. యువత మేలుకో డ్రగ్స్ మానుకో, కావొద్దు యువత మత్తుకు బానిసా అంటూ నినాదాలు చేస్తూ తల్లాడ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ యువకులు గుట్కా, పాన్ పరాక్, గంజాయి, చెడు ఆడవాళ్లకు దూరంగా ఉండాలన్నారు. యువకులు మంచిగా చదువుకొని సమాజంలో ఉన్నత స్థితిలో ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాలభారతి విద్యాసంస్థల కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్ కుమార్, ఏఎస్ఐ, పోలీస్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ డేలో అందిన దరఖాస్తుల పరిష్కారించండి

**అధికారులకు అధేశించిన జిల్లా కలెక్టర్**
**గ్రీవెన్స్ డేకి భారీగా బాధితులు**
**సమస్యలను అడిగి తెలుసుకున్న జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్**



**ఖమ్మం, జూన్ 26(విజయం న్యూస్):**
గ్రీవెన్స్ డేలో అందిన దరఖాస్తుల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి. పి. గౌతమ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి సమావేశ మందిరంలో పలు సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను అర్జీదారుల నుండి స్వీకరించి తగు చర్య నిమిత్తం ఆయా శాఖల జిల్లా అధికారులకు ఎండార్సు చేసి పరిష్కారానికి తగు చర్యలకై సూచించారు. ఏన్కూరు మండలం అన్నారుగూడెం గ్రామంకు చెందిన మట్టా వెంకటేశ్వర్లు వికలాంగుల పెన్షన్ మంజూరు చేయగలరని సమర్పించిన దరఖాస్తును జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శాఖకు తగు చర్య నిమిత్తం ఆదేశించనైనది. రఘునాథపాలెం మండలం కోటపాడు గ్రామానికి చెందిన బి. రమణ భర్త చనిపోయి మూడు సంవత్సరాలు అయినా వితంతు పెన్షన్ మంజూరు కాలేదని, సమర్పించిన దరఖాస్తును జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ తగు చర్య నిమిత్తం ఆదేశించనైనది. ఎర్రుపాలెం మండలం ఎర్రుపాలెంకు చెందిన షేక్ జిలాని కు గుండె ఆపరేషన్ అయినదని ఇద్దరు కుమార్తెలు ఉన్నారని ఆసరా ఇప్పించగలరని కోరిన దరఖాస్తును సంబంధిత డి.ఆర్.డి.ఓకు తగు చర్యల నిమిత్తం ఆదేశించనైనది. ఖమ్మం అర్బన్ మండలం పాండురంగాపురంకు చెందిన యలమందల ధనలక్ష్మి డబుల్ బెడ్రూమ్ కొరకు చేసిన దరఖాస్తును ఖమ్మం అర్బన్ తహశీల్దారుకు తగు చర్య నిమిత్తం ఆదేశించనైనది. తిరుమలాయపాలెం మండలం తిరుమలాయపాలెంకు చెందిన దిరిశాల జ్యోతి తనకు ఇల్లు లేదని కిరాయి ఇంట్లో వుంటున్నానని డబుల్ బెడ్రూమ్ ఇప్పించగలరని కోరిన దరఖాస్తును తహశీల్దార్ తిరుమలాయపాలెంకు తగు చర్య నిమిత్తం ఆదేశించనైనది. కొణిజర్ల మండలం లాలాపురం గ్రామానికి చెందిన కొమ్ము భద్రయ్య మొక్కజొన్న పంట నష్టం పరిహారం ఇంకా రాలేదని చేసిన దరఖాస్తును జె.డి.ఏ తగు చర్య నిమిత్తం ఆదేశించనైనది. ముదిగొండ మండలం వనంవారి కిష్టాపురంకు చెందిన నెల్లూరి జానకి రామయ్య మొక్కజొన్న పంట నష్టం 5 ఎకరాలకు రాలేదని చేసిన దరఖాస్తును సంబంధిత వ్యవసాయ శాఖ అధికారికి తగు చర్యల నిమిత్తం ఆదేశించమైనది. కొణిజర్ల మండలం గుబ్బగుర్తి గ్రామానికి చెందిన సర్పంచ్ మీర్జా రోషన్ బేగ్ అంగన్వాడి బిల్డింగ్ మంజూరు చేయగలరని కోరిన దరఖాస్తును సంబంధిత మహిళా శిశు సంక్షేమ శాఖకు తగు చర్యల నిమిత్తం ఆదేశించనైనది. ముదిగొండ మండలం సువర్ణపురం గ్రామంకు చెందిన ఏర్పుల వెంకమ్మ పొలంకు ఉన్న దారిని చెక్కి చెరిపినారని కోరిన దరఖాస్తును జిల్లా నీటిపారుదల శాఖకు తగు చర్యల నిమిత్తం ఆదేశించనైనది. తల్లాడ మండలం ముద్దునూరు గ్రామానికి చెందిన పి. నర్సింహారావు భూమిని అక్రమించినారని తహశీల్దారుకు దరఖాస్తు చేసిన పట్టించుకోవడం లేదని పెట్టిన దరఖాస్తును సంబంధిత తహశీల్దారుకు తగు చర్యల నిమిత్తం ఆదేశించనైనది. ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి గ్రామానికి చెందిన కొప్పుల రామస్వామికు చెందిన సర్వే నెం. 174/1లో ఉన్న భూమి మట్టి తవ్వుతుంటే గ్రామ పంచాయితీ కార్యదర్శి నిలుపుదల చేశారని సమర్పించిన దరఖాస్తును డిప్యూటీ తహశీల్దారు ల్యాండ్ ఎక్విజేషన్ వారికి తగు చర్యల నిమిత్తం ఆదేశించనైనది. ఏన్కూరు మండలం నూకాలంపాడుకు చెందిన పోతురాజు శ్రీరాములు తన కుమారుడు చనిపోయినందులకు అప్పటి గురుకుల పాఠశాల బోనకల్ నందు అవుట్సోర్సింగ్ పద్ధతిన రికార్డు అసిస్టెంట్ ఇచ్చినారు. వి.ఆర్. ఏల పద్ధతిన రెగ్యులర్‌గా రికార్డు అసిస్టెంట్ ఇప్పించగలరని చేసిన దరఖాస్తును సంబంధిత ఆర్.సి.ఓ. గురుకులంకు తగు చర్య నిమిత్తం ఆదేశించనైనది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, శిక్షణ అసిస్టెంట్ కలెక్టర్ రాధికా గుప్తా, జిల్లా రెవెన్యూ అధికారి శిరిష సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మహారాష్ట్రలో సీఎం కేసీఆర్‌తో నామా పయనం

**మొదటి పేజీ తరువాయి..**
పార్టీ పార్లమెంటరీ నేత కే. కేశవరావు, లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు సీఎం పర్యటనలో భాగస్వాముల య్యారు. రోడ్డు మార్గాన హైదరాబాద్ ప్రగతి భవన్ నుంచి సీఎం కేసీఆర్ నాయకత్వంలో భారీ కాన్వాయ్ బయలు దేరి వెల్లింది. ప్రత్యేక వాహనం లో సీఎం కేసీఆర్ నిర్దేశకత్వంలో ఎంపీ నామ నాగేశ్వరరావు, మంత్రులు, ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీలు, ఎంపీలతో కలసి మహారాష్ట్ర కు 600 కు పైగా కార్లతో కాన్వాయ్ వెళ్ళింది. ఈ యాత్ర పట్ల



సర్వత్రా ఆసక్తి నెలకొన్నది. సీఎం కేసీఆర్ కాన్వాయ్ సాయంత్రానికి సోలాపూర్ చేరుకున్నది. ప్రత్యేక పూజలు అనంతరం జరిగిన సభలో సీఎం కేసీఆర్‌తో కలసి ఎంపీ నామ పాల్గొన్నారు. సీఎం కాన్వాయ్ రేపు పండరీపురం చేరుకుంటుంది. ఈ సందర్భంగా సీఎం సమక్షంలో జరిగే చేరికలు కార్యక్రమంలో కూడా ఎంపీ నామ నాగేశ్వరరావు భాగస్వాములవుతారు.

**కేసీఆర్‌కు వీర తిలకం దిద్ది, ఘన స్వాగతం పలికిన మహిళలు**

మహారాష్ట్ర పర్యటనలో సీఎం కేసీఆర్ కు మహిళలు పెద్ద ఎత్తున ఎదురేగి, వీర తిలకాలతో ఘన స్వాగతం పలుకిన దృశ్యాలు కార్యకర్తలను, నాయకులను ఆద్యంతం ఉవ్వెత్తున ఉద్రూతలూగించాయి. సీఎం కేసీఆర్ పక్కనే పార్టీ పార్లమెంటరీ నేత కే. కేశవరావు, లోక్ సభ లీడర్, ఎంపీ నామ నాగేశ్వరరావు, తన్నీరు హరీష్ రావు, సంతోష్ కుమార్ , జదీశ్ కుమార్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, సత్యవతి రాథోడ్, బీవీ పాటిల్, జీవన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఏలూరి శ్రీనివాస్ రావు సేవలు అద్భుతం

## వీడ్కోలు సమావేశంలో కొనియాడిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం, జూన్ 26(విజయం న్యూస్):**
ఇడి, ఎస్సి కార్పొరేషన్‌గా ఏలూరి శ్రీనివాసరావు విశిష్ట సేవలు అందించారని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. ఇడి, ఎస్సి కార్పొరేషన్ నుండి మాతృ శాఖకు పంపుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారిచేయగా, సోమవారం కలెక్టర్ ఇడి, ఎస్సి కార్పోరేషన్ విధుల నుండి ఏలూరి శ్రీనివాసరావు ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, సంవత్సర కాలం ఏలూరి శ్రీనివాసరావు ఉత్తమ సేవలు అందించారని, జిల్లాలో దళితబంధు పథక విజయవంతంలో కీలకపాత్ర పోషించారని అన్నారు. నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వర్తించారని ఆయన సేవలను కొనియాడారు. దళితబంధు పథక అమలుతోపాటు, జీవో 58, 59 పరిశీలన, గొర్రెల యూనిట్ల సేకరణ విధులు సమర్థవంతంగా



నిర్వహించారని, మాతృ శాఖలో ఇంతే బాధ్యత, నిబద్ధత, ఉత్సాహంతో పనిచేయాలని అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఏలూరి శ్రీనివాసరావు ని శాలువతో సత్కరించి, బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, శిక్షణా సహాయ కలెక్టర్ రాధిక గుప్తా, జిల్లా రెవిన్యూ అధికారిణి ఆర్. శిరీష, జెడ్పి సిఇఓ అప్పారావు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం, జూన్ 26(విజయం న్యూస్):**
జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణలోని ఈవియం గోడౌన్ లో రానున్న ఎన్నికల కొరకు నిర్వహిస్తున్న ఈవియం ఎఫ్.ఎల్.సి., ఈవియంలను భద్రపరచడాన్ని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా, రానున్న అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకొని ఖమ్మం జిల్లాలో వివిధ రాజకీయ పార్టీల సమక్షంలో చేపడుతున్న మొదటి స్థాయి ఈవీఎంల తనిఖీని, ఈవియంల గోడౌన్ లోకి ప్రవేశించడం మొదలు కొని ఈవీయం బ్యాలెట్ యూనిట్ (బియు), కంట్రోలింగ్ యూనిట్ (సి యు), వివిపాట్ యంత్రాల మొదటి దశ చెకింగ్ ప్రక్రియ, ఈవియంలను భద్రపరిచే గదిని, సమస్యలు తలెత్తిన వాటిని వేరుగా భద్రపరచడం, భద్రత సిబ్బంది, బ్యారికేటింగ్ తదితరాలను కలెక్టర్ పరిశీలించి, అధికారులకు సూచనలు చేశారు. ప్రతి ఇవిఎం ను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ఏ దశలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు చేపట్టాలని ఆయన తెలిపారు. ఈవీఎంల నోడల్ అధికారి తనిఖీ జిల్లాలో ఈవీఎంల మొదటి స్థాయి తనిఖీ ప్రక్రియను పరిశీలనకై కేంద్ర ఎన్నికల సంఘం నియమించిన నోడల్ అధికారి (డిప్యూటీ సిఇఓ) ఏ. వెంకటేశ్వరరావు సోమవారం జిల్లా ప్రజాపరిషత్ ఆవరణలోని ఈవీఎంగోడౌన్ సందర్శించి, మొదటి స్థాయి ఈవీఎంల తనిఖీ ప్రక్రియను పరిశీలించారు. చేపడుతున్న తనిఖీ ప్రక్రియ గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లు చేయాలని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు స్నేహాలత మొగిలి, ఎన్. మధుసూదన్, ఏసీపీ వై. వెంకటేశ్వరరావు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు మదన్ గోపాల్, రాంబాబు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# పీపుల్స్ మార్చ్ పైలాన్‌ను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

**(ఖమ్మం రూరల్-విజయం న్యూస్)**
పొన్నేకల్లులో ఏర్పాటు చేస్తున్న సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర పైలాన్‌ను సోమవారం జిల్లా, నగర కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. ఈ సదర్భంగా వారు మాట్లాడుతూ.. ఖమ్మంలో నిర్వహించనున్న బహిరంగ సభ రోజే ఈ పైలాన్‌ను ఆవిష్కరించడం జరుగుతుందని త్వరగా పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్ లకు సూచించారు. ఈ పై లాన్‌ను సంద్శించిన వారిలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, మాజీ ఎమ్మెల్సి పోట్ల నాగేశ్వరరావు. పాలేరు పిసిసి సభ్యులు రాయల నాగేశ్వర్ రావు,నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్, కిసాన్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్, తదితర నాయకులు పాల్గొన్నారు.




# విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలి

## జిల్లా విద్యాశాఖ అధికారి ఈ.సోమశేఖర శర్మ

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారి ఈ.సోమశేఖర శర్మ అన్నారు. ఖమ్మం లోని అజీజ్ గలీలో గర్ల్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో గత సంవత్సరం పదవ తరగతి ఇంటర్మీడియట్ పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలు కొరకు ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు తమకు నచ్చిన రంగాన్ని ఎంచుకొని క్రమశిక్షణతో రాణించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. చదువు అంటే కేవలం పుస్తకాలలో ఉన్నది మాత్రమే కాదని సమాజం పట్ల అవగాహన పెంచుకుని అన్ని విషయాల పట్ల పరిజ్ఞానాన్ని మెరుగుపరచుకోవాలన్నారు. అంతేగాక మనం ఏదైతే చదువుకున్నామో దాన్ని నిజజీవితంలో ఉపయోగపడే విధంగా ప్రయత్నం చేయాలన్నారు. సెల్ఫోన్ మూజు లో పడి ఇన్స్టాగ్రామ్ వాట్సాప్ లలో సమయం వృధా చేసుకుని జీవితాలను పాడు చేసుకోవద్దన్నారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులందరికీ అభినంద నలు తెలియజేసి జ్ఞాపికలు అందజేశారు. చక్కటి కార్యక్రమాన్ని నిర్వహిం చినందు కు జిఐఓ నిర్వాహకులకు ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఆక్స్ఫర్డ్ స్కూల్ ప్రిన్సిపల్ మొహమ్మద్ జాఫర్ అలీ మతిన్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, నైతిక ప్రవర్తన, సామాజిక బాధ్యతతో పాటు నీతి నిజాయితీ వంటి మంచి లక్షణాలను అలవర్చుకోవాలని అన్నారు. పట్టుదల ఉంటే మన కలలను సాకారం చేసుకోవచ్చని అన్నారు. అనంతరం న్యూ విజన్ ప్రిన్సిపల్ అబాద అలి మాట్లాడు తూ విద్యార్థులు ప్రణాళిక ప్రకారం సమయపాలన పాటిస్తూ చదివితే అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తారని ప్రతి విద్యార్థి దగ్గర ప్రతిభ ఉంటుందని దానిని బయటకు తీయాలని మీ వద్ద ప్రతిభ ఉంటే మిమ్మల్ని ఎవరు ఏమీ చేయలేరని అన్నారు. విద్యార్థులు ఒక ప్రణాళికను తయారు చేసుకుని భవిష్యత్తును నిర్దేశించుకోవా లన్నారు. ఈ కార్యక్రమంలో జమాఅతె ఇస్లామి హింద్ రాష్ట్ర కార్యదర్శి మొహ మ్మద్ ఇలియాస్, జమాఅతె ఇస్లామీ హింద్ ఖమ్మం జిల్లా రూరల్ అధ్యక్షులు మొ హ మ్మద్ అబ్దుల్ ముజీబ్, ఖిల్లా అధ్యక్షులు అబ్దుల్ మలిక్ జిఐఓ ఖమ్మం పట్ట ణ అధ్యక్షురాలు హాఫ్స మహావీన్, పట్టణ కార్యదర్శి నాహియా ఫరీస్, క్యాంపస్ ఆర్గ నైజర్ హాఫ్స సాదియా, దావా ఆర్గనైజర్ సుమయ్యా సిరాజ్, ఖుతిజ తుల్ కుబ్రా, సీమా నాజినీన్,అకీయా. హనీపా, మహేరా, సారహా సుమయ్య పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యారంగాన్ని విస్మరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

## ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టి ప్రవీణ్

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఖమ్మం జిల్లా కలెక్టరేట్ ముందు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టి ప్రవీణ్ మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై నేటికీ 15 రోజుల పైన గడుస్తా ఉన్న ఇప్పటివరకు కూడా అన్ని పాఠశాలలో కళాశాలలో పార్టీ పుస్తకాలు పూర్తి స్థాయిలో అందించినటువంటి పరిస్థితి లేదు. అదేవిధంగా పాఠశాలలో విద్యార్థులకు రెండు జాతుల యూనిఫామ్లను అందిస్తామని చెప్పారు. కానీ ఎక్కడా కూడా ఇచ్చినటువంటి పరిస్థితి కనబడటం లేదు జిల్లా వ్యాప్తంగా ఖాళీగా ఉన్నటువంటి లెక్చరర్ పోస్టులు టీచర్ పోస్టులు భర్తీ చేయాలని అదేవిధంగా ఖమ్మం జిల్లా మొత్తంలో ఇద్దరు మాత్రమే రెగ్యులర్ ఎంఈవోలు ఉన్నారని మిగిలిన 19 మంది ఎంఈఓ హెచ్ఎం లుగా పనిచేస్తూ ఎంఈఓ లు గా ఉన్నారని తక్షణమే 19 మంది రెగ్యులర్ ఎంఈఓ ని నియమించాలని అదేవిధంగా బీసీ వసతి గృహాల్లో అడ్మిషన్ చేసుకునేందుకు ఆన్లైన్ విధానాన్ని తీసుకొచ్చారని తక్షణమే దాని రద్దు చేయాలని కార్పొరేట్ ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజులు దోపిడీని అరికట్టాలని మధ్యాహ్న భోజనానికి అధిక నిధులను కేటాయించి నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్ ఛార్జీలను పెంచాలని అన్ని బడులను మన ఊరు మనబడి కింద చేర్చాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు పర్వీన్ జిల్లా కమిటీ సభ్యులు సాయి, నవ్య ,సంగీత, నాయకులు వీరేందర్, రాగిణి, సరళ, సుమలత, షరీఫా ,సమీరా తదితరులు పాల్గొన్నారు.

# బుడగ జంగాల వారిని కలిసిన కాంగ్రెస్ నాయకులు..

## జిల్లా, నగర కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, జావేద్

(ఖమ్మం నగరం-విజయం న్యూస్)



నగరంలో 22వ డివిజన్ లో గల బుడగ జంగాల వారిని నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ తో కలిసి సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారితో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ..జూలై 2వ తేదీ ఖమ్మం జిల్లాలో నిర్వహించనున్న పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ముగింపు సభను విజయవంతం చేయాలని కోరారు.పీపుల్స్ మార్చ్ పాదయాత్ర తో సిఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క అన్ని వర్గాల ప్రజలతో మమేకమవుతూ వారి సమస్యలను తెలుసుకుంటున్నారని అన్నారు. ఖమ్మం లో నిర్వహించనున్న బహిరంగ సభలో వారి సమస్యల పరిష్కారానికి ముందుకు పోవాల్సిన అంశాల గురించి వివరించనున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ సభను విజయవంతం చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. అనంతరం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ.. ఆదిలాబాద్ జిల్లా భోద్ నియోజక వర్గంలో పిప్పిరి మండలంలో ప్రారంభమైన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర వచ్చే నెలలో ఖమ్మం లో ముగుస్తుందని తెలిపారు. అందులో భాగంగా ఖమ్మంలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ అధినాయకులు రాహుల్ గాంధీ పాల్గొనున్నారని, ఈ సభకు భారీ సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. బుడగ జంగాల నాయకులు కార్యకర్తలు అభిమానులు అత్యధిక మంది పాల్గొని సభను విజయవంతం చేయడానికి కృషి చేయాలని కోరారు. అనంతరం వారిని బుడగ జంగాల నేతలు శాలువాలతో సత్కరించారు.

### గురూజీ సగతేవరాజు ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

22 వ డివిజన్ గురూజీ సగతేవరాజుని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, ఖమ్మం నగర అధ్యక్షుడు మహమ్మద్ జావిద్ మర్యదపూర్వకంగా కలిశారు. అనంతరం వారు వీరికి శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో 2 వ డివిజన్ కార్పొరేటర్ మలిదు వెంకటేశ్వర్లు, రాష్ట్ర మైనారిటీ సెల్ కన్వీనర్



రబ్బానీ,జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు మూజహిద్ హుస్సేన్, నగర సేవాదల్ అధ్యక్షులు సయ్యద్ గౌస్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపా అధ్యక్షులు కొంటె ముక్కుల నాగేశ్వరరావు, గంగ రాజు,రఘునాథ పాలెం మండల అధ్యక్షుడు భూక్యా బాలాజీ, మారం కరుణాకర్ రెడ్డి, సత్యం బాబు, మూజాహిద్, అనాసి రాధ కృష్ణ, శివ, సాంబయ్య, ఏవి రాజు, దశరవహం తది తరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ను గెలిపిద్దాం..తెలంగాణకు వెలుగులు నింపుదాం

## ఉద్యోగాలు రావాలంటే కాంగ్రెస్ రావాలి

## గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో

## కాంగ్రెస్ నేత డాక్టర్ రవి

(ఇల్లెందు-విజయం న్యూస్)

తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు వెలుగులు చూడాలంటే, పేదప్రజల జీవితాల్లో వెలుగులు నిండాలంటే ప్రజలందరు కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఇల్లెందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ జి.రవి కోరారు. ఇల్లందు నియోజక వర్గం గార్ల మండలంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ధనియకుల రామారావు, మండల కాంగ్రెస్ కమిటీ కార్యనిర్వక అధ్యక్షులు తాళ్లపల్లి కృష్ణ గౌడ్ తో కలసి గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించిన ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుల డాక్టర్. జి .రవి హాజరై ఇంటింటికి తిరుగుతూ హాత్ సే హాత్ జోడో యాత్ర కార్యక్రమాన్ని చేపట్టారు. గార్ల మండల%శీ% గోపాలపురం, కోట్య నాయక్ తండ గ్రామ పంచాయతీలలో ప్రతి గడపగడపకు తిరుగుతూ ప్రజలతో మమేకమై వారికి రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క 2023లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో సబ్బండ వర్గాలకు ప్రకటించిన మేలును గురించిన (డిక్లరేషన్)సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడుతూ 2023 లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతన్నలకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ, భూమి లేని రైతు కూలీలకు సంవత్సరానికి 12 వేల ఆర్థిక సహాయం, ధరణి పోర్టల్ రద్దుచేసి పోడు భూములకు పట్టాల పంపిణీ, రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర, 500 రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్, మహిళలకు పావలా వడ్డీ రుణాలు, ఒక ఇంట్లో అర్హులైన దంపతులు ఇద్దరికీ 5000 రూపాయల వృద్ధాప్య పెన్షన్, తెల్ల కార్డున్న ప్రతి కుటుంబానికి 5 లక్షల వరకు అన్ని జబ్బులకు ఆరోగ్య శ్రీ పథకం కింద ఉచిత వైద్యం, ఇల్లు లేని ప్రతి కుటుంబానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం ఇందిరమ్మ ఇల్లుల మంజూరు, ప్రతి పేద కుటుంబానికి 9 రకాల నిత్యావసర సరుకుల (రేషన్) పంపిణీ, నిరుద్యోగులకు నెలకు 4000 రూపాయల నిరుద్యోగ భృతి, ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాల భర్తీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనారిటీ, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులందరికీ ఫీజు రియంబర్స్మెంట్, తెలంగాణ అమరవీరుల కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, నెలకు 25 వేల గౌరవ పెన్షన్, 18 సంవత్సరాలు పైబడి చదువుకునే ప్రతి యువతీకి ఎలక్ట్రిక్ స్కూటర్ అందజేత, కేజీ టు పీజీ ఉచిత విద్య , తదితర సంక్షేమ కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతుందని వారు ప్రజలకు



వివరించారు. తెలంగాణలో ప్రజా సంక్షేమం బాగుండి ,సమ సమాజ స్థాపన జరగాలంటే ఇందిరమ్మ రాజ్యం రావాలని ,కావున ప్రజలందరూ రానున్న 2023 సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించాల్సిందిగా పారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గార్ల మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ధనియాకుల రామారావు, గార్ల మండల కాంగ్రెస్ కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షులు కృష్ణ గౌడ్, శంషాద్, గోసు నగేష్, ఎర్రగడ్డ శ్రీనివాస్, హనుమంతరావు, భీమా నాయక్, రూప్ల,గణేష్ ,ఇల్లందు పట్టణ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పసిక తిరుమల్, ఇల్లందు పట్టణ మాజీ కౌన్సిలర్ ధరావత్ కృష్ణ, ఇల్లందు పట్టణ కాంగ్రెస్ కమిటీ బీసీ సెల్ అధ్యక్షులు ఆనంద్, ఇల్లందు నియోజకవర్గ సోషల్ మీడియా కో కోఆర్డినేటర్ అరవిందస్వామి, ఇల్లందు పట్టణ కాంగ్రెస్ కమిటీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పాష,ప్రసాద్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.